మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 12 మార్చి 2025 | పేజీలు 8


# సాంకేతిక విద్యతో బాలికా సాధికారత : ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో పథకం కింద పట్టణ కేంద్రంలోబాలికల కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. భేటీ బచావో భేటీ పడావో పథకం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ బాలికా సాధికారతకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఈ శిక్షణ కేంద్రం బాలికలకు నైపుణ్యాభివృద్ధికి ఒక వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరోజిని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, శిక్షణ కేంద్రం నిర్వాహకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిర్వాసిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

## - కలెక్టర్ విజయదిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు అన్ని విధాల మేలు జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి తో కలిసి రెవెన్యూ,ఇరిగేషన్,సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్,తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా,చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా,ఒంటి గుడిసె తండా,పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు, కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్లు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు కొందరు అడ్డుపడుతున్నారని, భూమి కోల్పోయిన వారికి అపోహలు, భయాన్ని కలుగచేస్తున్నట్లు, ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు . ఉదండా పూర్ రిజర్వాయర్ లో భూమి కోల్పోయిన వారికి ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం అందేలా చూడాలని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించినట్లు, ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు ఉదండపూర్ రిజర్వాయర్ అర్%డ%ఆర్ విషయంలో ఏమైనా సమస్యలు వుంటే ఆర్డీవో దృష్టికి తీసుకు రావాలని ఆయన అన్నారు. స్పెషల్ కలెక్టర్ (ఎల్. ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,. ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు లే అవుట్ల అభివృద్ధి జరిగేలా చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** మంగళవారం గద్వాల్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్లు 898,900,93 ప్రాంతాల్లో లే అవుట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రణాళికకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. సర్వే నంబర్ 898లో లేఅవుట్ తనిఖీ సందర్భంగా అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ లైన్లు,మ్యాన్‌హెూల్స్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.లే అవుట్‌లో అంతర్గత రహదారులు, ప్రతి ఇంటికి నీటి కనెక్షన్,సేవరేజీ లైన్,స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్, సెప్టిక్ ట్యాంక్ లేదా ఎస్‌టీపీ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.ఓపెన్ స్పేస్‌లను పచ్చదనంతో అభివృద్ధి చేసి,ప్రహరీ నిర్మించాలని సూచించారు. అనంతరం సర్వే నంబర్లు 900,93 ప్రాంతాల్లో లే అవుట్‌ను పరిశీలించిన కలెక్టర్, నీటి వనరులు, అప్రోచ్ రోడ్డు, విద్యుత్, డ్రెయినేజ్ కనెక్షన్లు సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు.లే అవుట్‌కు సంబంధించిన భూమిని అధికారికంగా పరిశీలించి, మంజూరు ప్రణాళిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,మున్సిపల్ కమిషనర్ దశరథ్,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,ఎ.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద నాట్కో ఫార్మా ట్రస్ట్ వారి సహకారంతో టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ రాజేశం, నాట్కో ఫార్మా ట్రస్ట్ సి ఎస్ ఆర్ హెడ్ మదన్, టీబీ కన్సల్టెంట్ గణ జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జిల్లాలో టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 90 రోజుల నుంచి ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, ఈ స్క్రీనింగ్ లో 721 మందికి టీబీ గుర్తించినట్లు చెప్పారు. ఈ స్క్రీనింగ్ ప్రక్రియ నిర్వహణలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకంగా నిలుస్తుందని చెప్పారు. క్షయ రోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోగము వచ్చినవారు ఆందోళన పడవలసిన పనిలేదని, ఆరు నెలలు క్రమం తప్పకుండా సరైన పోషకాహారము, వైద్యులు సూచించిన మందులు తీసుకున్నట్లయితే నయమవుతుందని చెప్పారు. పొగ త్రాగడం మద్యం సేవించడం వంటివి మానుకోవాలని సూచించారు. తగు జాగ్రత్తలు అన్నీ క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు పాటిస్తే తప్పనిసరిగా ఈ జబ్బు నయమవుతుందని చెప్పారు. ఈ జబ్బు సోకినవారు జాగ్రత్తలు తీసుకోకుండా ఉంటే ఇంట్లో వారికి కూడా సోకే ప్రమాదం ఉంటుందని కాబట్టి జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. మన జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు రోగులందరికీ ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన నాట్కో ట్రస్టు వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఒక్కో కిట్టు పై రూ. 600 వెచ్చించి అందజేస్తున్నారని చెప్పారు. జెడి రాజేశం మాట్లాడుతూ నాట్కో వారి సహకారంతో ప్రతి నెల రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేయడం జరుగుతుందని, జాగ్రత్తలు పాటించి రోగులు నయం చేసుకునే దిశగా ముందుకెళ్లాలని చెప్పారు. నాట్కో సి ఎస్ ఆర్ హెడ్ మదన్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే, నాణ్యమైన మిగతా 2లో

# ఎస్ఎల్ బిసి వద్ద మిగిలిన వారి కోసం 18వ రోజు అన్వేషణ

## - రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం

## - డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్ఎల్ బిసి టన్నెల్ కార్యాలయంలో సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ సమావేశంలో ప్రస్తుత సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. టన్నెల్. సహాయక చర్యలలో అనుసరించాల్సిన విధి విధానాలు, రోబోటిక్స్, మెకానికల్ పరికరాల వినియోగం, మట్టి తొలగింపు ప్రక్రియ, భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించిన అధికారులు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడానికి తీసుకోవాలని అధికారులకు అవసరమైన అన్ని చర్యలు వివరించారు ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలలో రోబోలను ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మంగళవారం ఉదయం హైద్రాబాద్‌కు చెందిన అన్వి రోబోటిక్స్ సంస్థకు చెందిన ఏఐ బేస్డ్ కెమెరా సదుపాయం గల రోబోటిక్‌ను సంస్థ ప్రతినిధులు విజయ్ అక్షయ్ లు లోకో ట్రైన్ లో సొరంగంలోకి వెళ్ళారు అన్వి రోబోటిక్ సంస్థకు చెందిన ప్రతినిధులు దగ్గర ఆఫీసులో కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాట్లను ప్రారంభించినట్లు వివరించారు ప్రమాద ప్రదేశంలో చేపట్టే సహాయక చర్యల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించ కుండ రోబో ల సహాయక చర్యలు ఉపయోగించుకుంటున్నట్లు వివరించారు . సహాయక చర్యల్లో కావలసిన సామాగ్రితో పాటు సహాయక బంధాలు మరోమారు కడవర్ డాగ్స్ ప్రమాద ప్రదేశానికి వెళ్లాయని తెలిపారు ఈ సమావేశంలో, జీయోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్ సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు హాజరయ్యారు

సూర్య
www.suryaa.com
బుధవారం
12 మార్చి 2025

## వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

సమాజం ఏర్పాటవుతుందని ఉద్దేశంతో మా వంతు బాధ్యతగా 6 నెలల పాటు వనపర్తి జిల్లాలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేసి జిల్లాను టీబీ రహితంగా మార్చేందుకు ముందడుగు వేసినట్లు చెప్పారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన రోగులందరికీ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర వైద్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు, ఆశా వర్కర్లు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీదేవి పూర్ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన పల్లెపాగు ఆనందం(50) ఈనెల 7న మధ్యాహ్న సమయంలో తన గ్రామం లక్ష్మీ దేవి పూర్ నుండి కూరగాయలు కొనుగోలుకై తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై మండల కేంద్రానికి వచ్చి కూరగాయలు కొనుగోలు చేసుకుని తిరిగి వెళుతుండగా మార్గ మధ్యలో తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆత్మకూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు మెరుగైన వైద్యం కై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడని ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు మృతునికి వరసకు తమ్ముడగు సంధ్యపాగు శాలివాహన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సంస్కృతికి నిలయాలు శిశు మందిరాలు

### - బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ

### -జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సాంస్కృతి సాంప్రదాయాలకు సరస్వతి శిశు మందిరాలు నిలయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ. కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ రాష్ట్ర బీజీపీ సీనియర్ నాయకులు నాగురావు నామాజీ లు మాట్లాడుతు శిశు మందిరాలలో చదువుతో పాటు దేశ భక్తి సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పుతున్నారు అని అన్నారు.ప్రస్తుత సమాజంలో విదేశాల్లో మన దేశ సంస్కృతిని పాటిస్తుంటె మనవారు సంస్కృతిని మరచిపో తున్నారని అన్నారు.సాంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయంటే శిశు మందిరాల గొప్పతనమే నని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టకుంటు న్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ కార్యవాహా ప్రభాకర్,జిల్లా వి ఎచ్ పి అద్యక్షుడు డాక్టర్ రాంబాబు,బి జెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,నందు నామాజీ,రవి కుమార్ గౌడ్, గురు మేస్త్రి,గోపాల్ యాదవ్,అపి రెడ్డి పల్లి రాము,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేరపళ్ళలో ఘనంగా గజలేశ్వరి జాతర



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పేరపళ్ళ గ్రామంలో మంగళవారం రోజు గజేలేశ్వరి జాతర ఘనంగా మొదలైంది. ఉదయం పూట గ్రామ ప్రజలు జల్ది బిందె ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు . సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు నైవేద్యాలు సమర్పించుకున్నారు. రాత్రి ఉద్దాలు సమర్పించి బుధవారం రోజు కూడా యదావిధిగా జాతర మహెూత్సవాలు కొనసాగుతయని రెట్టపట్లు భజన కీర్తనలు భక్తులకు భోజన వసతి వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆలయ కమిటీ గ్రామ పెద్దలు తెలిపారు.

## వికసిత్ భారత్ రిజిస్ట్రేషన్ గడువు పొడగింపు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 18 నుంచి 25 సంవత్సరాల వయసు గల యువతీ యువకులు పాల్గొనబోయే వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు కార్యక్రమంలో నమోదు చేసుకొని వీడియో అప్లోడ్ చేసుకునే గడువును ఈనెల 16వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. పద్మావతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జోగులాంబ గద్వాల, నారాయణపేట్, వనపర్తి, మహబూబ్నగర్ జిల్లాలోని డిగ్రీ కోర్సులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మరియు యువతీ యువకులు మైభారత్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఒక నిమిషం నిడివి గల వీడియోను అప్లోడ్ చేసుకొని తదుపరి ఎంవీఎస్ కళాశాలలో నిర్వహించబోయే వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొనాలని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కళ్ళజోడు పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన నవాబుపేట్, ఇప్పటూర్, యన్మన్ గండ్ల పాఠశాల విద్యార్థులకు, కళ్ళపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోడును"ఆర్బిఎస్కె కోస్గి"వారి ఆధ్వర్యంలో ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ హబీబ్ ఉన్నిసా బేగం, పార్వతి, చంద్రకళ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, వనజ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి పై అధికారులు శ్రద్ధ తీసుకోవాలి

### - బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాము



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లా కేంద్రం నారాయణపేట పట్టణంలో వేసవి మొదట్లోనే నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు సతమతం అవుతున్నారనీ నగర బిజెపి ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాకాలం, శీతాకాలం లో మిషన్ భగీరథ పైపు లైన్లు తరచూ లీకేజీ అయ్యి రోజుల తరబడి ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయి కష్టాలు పడ్డారని అన్నారు.గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ పైపు లైన్లు మరమ్మతుతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అయినా మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోక పోవడం విచారకరమని అన్నారు .ఇప్పటికైనా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** అక్రమంగా కృష్ణ నది నుంచి ట్రాక్టర్ల ద్వారా రాత్రిళ్ళో ఇసుక తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్, కృష్ణ పోలీసులు దాడులు నిర్వహించి ఐదు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ నది నుంచి అర్ధరాత్రి లో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా అక్రమార్కులు ఇసుక తరలిస్తుండగా ఒక ట్రాక్టర్ ఇసుక లోడుతో ,మిగతా నాలుగు ట్రాక్టర్లు ఖాళీగా ఉండగా పోలీస్ స్టేషన్ కు తరలించి యాజమాన్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఇసుక తరలించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## అత్యాశకు వెళ్లి సైబర్ నేరస్తుల ప్రలోబానికి గురి కావొద్దు

### - వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్:** వనపర్తిలోని ప్రధానమంత్రి కౌశల్ యోజన కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యాశకు వెళ్లి సైబర్ నేరస్తుల ప్రలోభానికి గురి కావద్దని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు అర్జించాలనే మన అత్యాశను సైబర్ నేరగాళ్లు లాభాలుగా మార్చుకుంటారని అపరిచిత వెబ్సైట్లో లాగిన్ అయ్యి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకోవద్దు మరియు చైన్ సిస్టం వంటి స్కాంలో మోసపోవద్దు అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు మరియు కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో కేంద్రం మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా ప్రతి మహిళ ఎదుగాలే

### -మహిళా సాధికారితతోనే అభివృద్ధి సాధ్యం



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఓ ఏం ఐ ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మద్దూర్ మండల కేంద్రం లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు నారాయణ పేట్ జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ముందడుగు వేయాలన్నారు. ఆనాడు సావిత్రీబాయి పూలే గొప్ప ఆలోచనతో అక్షరజ్ఞానం నేర్చుకున్న ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలన్నారు .అంతేకాకుండా అట్టడుగువర్గాల కోసం సావిత్రీబాయిపూలే, దుర్గాబాయి దేశ్ముఖ్, చాకలి ఐలమ్మ, సరోజనీనా యుడు లాంటి ఎంతో మహిళలు వీరనారీమణులుగా నిలిచారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి మహిళ సాధికారిత సాధిస్తేనే రాష్ట్ర, దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయేరోజుల్లో మహిళలు ఉన్నతస్థాయిలో ఉండాలన్నారు కార్యక్రమం లో ఓ ఏం ఎఫ్ మండల కో ఆర్డినేటర్ కృష్ణ,హెల్త్ వర్కర్స్ నాగమణి, లాలమ్మా, స్వాతి, మాధురి, అంజమ్మ పద్మ, భూమిక వాలెంటీర్స్ నరేష్., వివిధ గ్రామాల నుండి 60 మందికి పైగా జోగిని, ఒంటరి మహిళలు పాల్గొన్నారు

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామములో మంగళవారం విజయ కార్డియాక్ హాస్పిటల్ షాద్ నగర్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈశిబిరాన్ని మండల ఎస్ఐ విక్రమ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.డాక్టర్ విజయ చందులాల్ రాథోడ్,వైద్య బృందం 275 మందికి ఉచితంగా ఈసీజీ, జిఆర్బిఎస్, బిపి, జనరల్ చెకప్, గుండెకు సంబంధించిన,చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, సలహా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమాకాంత్ నాయుడు, శ్వేత, చైతన్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఖాజామైనోద్దీన్, చెన్నకేశవులు, శివకుమార్, సత్యనారాయణ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు
### - ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ రామ్ రెడ్డి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో ఏడు సెంటర్లలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవరోజు, మ్యాథ్స్, బోటనీ, సివిక్స్ ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు, 1662 మంది విద్యార్థులకు గాను, 1591 మంది విద్యార్థులు హాజరయ్యారని 71 మంది విద్యార్థులు గై హాజరైనట్లు తెలిపారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపల్ రామ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధగా చదువుకొని మంచి ర్యాంకులు సాధించాలని ఆయన సూచించారు.

## మే 4న అచ్చంపేటలో బొడ్రాయి పండుగ
### - మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో మే 4 తారీకు నాడు బొడ్రాయి పండుగ ఉన్నందున పట్టణంలోని 13వ వార్డు వలపట్ల కాలనీలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మంగళవారం బొడ్రాయి పండుగ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తోపాటు కమిటీ సభ్యులు రఘురాం, వెంకటేష్, సతీష్, శ్రీధర్, కాలనీవాసులు కౌన్సిలర్ అంతటి శివ కాలనీవాసులు మంద వెంకటయ్య గాలి ముడి తిరుత్తయ్య, జిలకర మల్లేష్, అంతటి శివప్రసాద్, అంతటి కృష్ణంరాజు, అంతటి వెంకటయ్య, పుట్టపాగ కరుణాకర్, మీసాల సిమోన్, మీసాల బాబు, మీసాల సుధాకర్, మండారి పర్వతాలు, అంతటి రామకృష్ణ, మంద శీను, అంతటి చింటూ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా పూర్వ విద్యార్థులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని చర్లగార్లపాడు గ్రామానికి చెందిన వీరేష్ దంపతులు మరణించగా వారి పిల్లలు ముగ్గురు అనాధలు అయ్యారు. వారిని ఆదుకునేందుకు మల్దకల్ జడ్పీ హైస్కూల్లో 1988-89లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆపిల్లలకు అండగా నిలిచి రూ.58వేలను అందజేసి వారికి అండగా నిలిచారు.అంతేగాక గద్వాలకు చెందిన మానవసేవే మాధవసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జర్నలిస్టు రామాంజనేయులు రెండు క్వింటాళ్ల బియ్యం,వంట సామాగ్రి,రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి,ఎద్దులగూడెం నరసింహారెడ్డి, దామ లక్ష్మీనారాయణ,ప్రేమరాజ్, పెద్దొడ్డి రాముడు,మురళీధర్ గౌడ్, రామాంజనేయ, వీడియో ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్, ఈదన్నగౌడ్, సురేష్ గౌడ్, పద్మరెడ్డి, ఆనందరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన. జంగిలి ఈదమయ్యా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి. శ్రీనివాస్ రెడ్డి. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు ఆయన వెంట. వెల్దండ. మాజీ ఉప సర్పంచ్ నిరంజన్. మాజీ ఎంపీటీసీ సభ్యులు జ్యోతి నిరంజన్. నాయకులు. కుడుముల శ్రీనివాస్ రెడ్డి. జంగిలి ప్రసాద్. యువ నాయకులు. ఆనంద్. సతీష్. గణేష్. ప్రవీణ్. సుమన్. వెంకటయ్య. రవికుమార్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎల్‌బిసి టన్నెల్లో 18 వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు
### - మిగతా ఏడుగురి మృతదేహాల కోసం గాలింపు - సహాయక చర్యల్లో పాల్గొంటున్న 110 మంది సిబ్బంది





**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలో గల ఎస్ఎల్బిసి సొరంగంలో చెక్కుకొని మృతి చెందిన ఏడుగురి కార్మికులకు కోసం మంగళవారం అధికారులు సహక చర్యలను ముమ్మరం చేశారు. ఈ సహాక చర్యల్లో వివిధ విభాగాలకు చెందిన 110 మంది సిబ్బంది పాల్గొంటున్నారు. కేరళ నుంచి రప్పించిన క్యాడవర్ డాగ్స్ సహాయంతో డి1, డి2, వద్ద మృతదేహాల కోసం తవ్వకాలు జరుపుతున్నారు. సొరంగంలో వస్తున్న బురద నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. జిల్లా అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి
### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ సర్వేలో భాగంగా కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ రావడం వల్ల ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కావడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిందని చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని మండిపడ్డారు, రైతుల రుణమాఫీ కోసం రానున్న బడ్జెట్లో బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు మూడు ఎకరాల వారికి కూడా పడలేదని తెలిపారు, టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదని విమర్శించారు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రస్తుతం ఇచ్చే ఐదు లక్షలు, గతంలో ఇచ్చిన లక్ష రూపాయల కంటే ఎక్కువ ఏమీ కాదని గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించి న్యాయబద్ధంగా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జి, కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు తుమ్మల జంగయ్య, కృష్ణయ్య, సాయిలు, గ్రామస్తులు నిరంజన్, బాలస్వామి, సుధాకర్, మిద్దె జంగయ్య, తదితరులు ఉన్నారు.

# కచ్చా లే అవుట్ ప్లాట్‌లను ఎవరు కొనుగోలు చేయవద్దు
### - మార్చి 31 చివరి నాటికి 25 శాతం రాయితీ తో ఎల్.ఆర్.ఎస్ చేయించుకొండి
### - ఎల్. ఆర్.ఎస్ లేని వారు మార్చి 31 తర్వాత ఇల్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూ కు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 29 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారి నుండి డబ్బులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్‌లే అవుట్‌లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పై మంగళవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ టౌన్ ప్లానర్‌లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ ఎల్.ఆర్. ఎస్ పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25 వేల మందికి నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో క్రమబద్ధీకరణ జరగటం లేదని ప్రశ్నించారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ చేయించి డబ్బులు కట్టించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ చేయించుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని అదేవిధంగా లే అవుట్లు, ప్లాట్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికిని చివరి నిమిషంలో సర్వర్ పనిచేయకుంటే లబ్ధిదారులు నష్టపోతారని అందువల్ల వెంటనే డబ్బులుకట్టి క్రనబద్ధికరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎట్టి పరిస్థితిలోనూ ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాట్లను ప్రజలు లోగోలు చేయవద్దని జిల్లా ప్రజలను సూచించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. ఎల్.ఆర్.ఎస్.కు డబ్బులు కట్టిన ప్లాటు యజమానులకు కలక్టర్ క్రమబద్ధీకరణ ఉత్తర్వు కాపీలను అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ లేఔట్ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి వైఖరిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫి వైఖరిని నిరసిస్తూ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.జిల్లా జడ్జి రఫీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని క్రమశిక్షణ రహితంగా క్లైంట్ లను,న్యాయవాదులను కించపరుస్తున్నారని అందుకు నిరసనగా విధులు బహిష్కరించాలని వీధుల బహిష్కరణబార్ అసోసియేషన్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,అసోసియేషన్ సభ్యులు తెలిపారు.జిల్లా జడ్జి వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోర్టు పోలియో జడ్జి మధుసూదన్ కు,రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహరెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగు రావునామాజీ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, కార్యదర్శి భీమ్రెడ్డి, న్యాయవాదులు రఘువీర్ యాదవ్, సీతారామారావు, సలీం, అమిరొద్దిన్, మల్లికార్జున్, సతీష్, మదన్, కూర్మన్న గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి,న్యాయవాదులు పాల్గొన్నారు.

**GENERAL NOTICE**

It is hereby inform to the General Public that **Sri. M. Shiva Prasad, S/o. M. Shankaraiah,** Aged 45 years, Occ: Business, R/o. H.No. 8-1-52/4, Teachers Colony, Mahabubnagar, Town & District - 509 001, having his property related original Document: H.No. 4-2-1123/1, R.C.C. Constructed Ground Floor and Second Floor Total Plot Area including open place, 114.52 sq.yrds. Situated at Gupta Garden, Kanyalal Bagh, Vikarabad Municipality, Vikarabad District, Original registered Sale Deed No. 2431/ 2021, dated 05-05-2021, which was main document to the said property was lost on 07-03-2025, while he was travelling from Mahabubnagar Town Bus Stand to Teachers Colony to his residence, and said document was not traced - out till Today.

Whoever finds the said original Sale Deed may be handedover to the under mentioned Address. They will be given suitable reward.

**AAKYAPOGU ADAMS**
M.A., B.Ed., LL.B.,
Advocate
Off: # 1-6-67/5, 1st Floor,
Naaz Complex, Station Road,
Yerrastatyam X Roads,
Mahabubnagar - 509 001.
Cell : 94405 46983.

## జ్ఞాన సమాజాన్ని నిర్మించడమే భీమ్ దీక్ష ఉద్దేశ్యం

### - స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్



**లింగాల, మేజర్ న్యూస్:** జ్ఞాన సమా జాన్ని నిర్మించడమే భీమ్ దీక్షా ఉద్దేశమని జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. మండల కేంద్రమైన లింగాలలోని ఏకలవ్య విగ్రహం ఎదుట స్వేరోస్ నాయకులు గట్టు రాజీవ్ ఆధ్వర్యంలో భీమ్ దీక్ష కరపత్రాలని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ నవ సమాజాన్ని నిర్మించడమే స్వేరోస్ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే అక్షరం, ఆరోగ్యం, ఆర్థికమనే మూడు అంశాలపై భీమ్ దీక్ష చేపట్టనున్నట్టు తెలియజేశారు.ఈ నెల15న ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో జరగబోయే ప్రారంభ భీమ్ దీక్ష కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పాదాల రాము, జగదాబ్బి, ఎర్ర కిరణ్ కుమార్, అశోక్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మాజీ డిసిసి అధికార ప్రతినిధి,మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జనంపల్లి దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, కేక్ కటింగ్ చేసి, నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకొని, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసిరామ్ నాయక్,మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,కారుకొండ భూపాల్ రెడ్డి, వాసు యాదవ్, కూచూర్ సురేష్, మార్కెట్ కమిటీ,మైసమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి విభాగాలు, మండల యువత అధ్యక్షులు నీలకంఠ,నవాజ్ రెడ్డి,రమేష్ గౌడ్, హమీద్, రవీందర్ రెడ్డి,కోట్ల రాజేష్, కొల్లి నరసింహులు,చిర్ప సత్యం,పోమాల నరేష్, ఆనంద్, రాజశేఖర్, మాధవులు, అంబదాస్, మంగేష్ నాయక్, తిరుపతయ్య, బంక వెంకటయ్య, పోమాల నరసింహులు,రాజు యాదవ్, కాటమయ్య గౌడ్, రమేష్ ,దుష్యంత్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలి

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని చంద్రఘడ్ ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్ లు మంగళవారం సందర్శించారు. చంద్రఘడ్ ఎత్తిపోతల యంత్రాల మరమ్మత్తులు, విద్యుత్తు మరమ్మత్తులకై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి 25 లక్షలు మంజూరు చేసిన నేపథ్యంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు లిఫ్ట్ యొక్క మరమ్మత్తులను చేసి రైతులకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి ఆ లిఫ్ట్ ను పరిశీలించి రైతులకు సక్రమంగా సాగునీటిని ఎప్పటికప్పుడు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. రైతులందరూ చంద్రఘడ్ ఎత్తిపోతల పథకం ద్వారా పంటలకు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, చంద్రఘడ్, ఈర్లదిన్నె, మిట్ట నందిమల్ల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు - కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు




**చారకొండ: మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ శంషుద్దీన్ అధ్యక్షతన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పదవి విరమణ, సన్మానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, వెల్దండ సీఐ విష్ణువర్ధన్రెడ్డిలు హజరయ్యారు. ఈసందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం శ్రమించవలసి ఉంటుందని అన్నారు. పోలీసులు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాడానికి పోలీసులు ఏలాంటి త్యాగాలకైనా సిద్ధపడాలని అన్నారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ దంపతులకు డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్ రెడ్డిలు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, యువకులు, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు శ్రీనివాస్ దంపతులకు శాలువ, పూలమాలలతో సన్మా నించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, వంగూరు, కల్వకుర్తి ఎస్సైలు మహేందర్, మాధవరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జగన్, టిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్ , కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ఎరుకలి గణేష్ గౌడ్, సవారి జంగయ్య గౌడ్, డాక్టర్ చిలువేరు సత్యం, డాక్టర్ ప్రతాప్ గౌడ్, చిత్తనూరి రమేష్, జెసిపి వెంకటయ్య గౌడ్ ,చింతపల్లి చండీశ్వర్ గౌడ్, వివిధ పార్టీ నాయకులు వ్యాపారవేత్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ డిమాండ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గత మూడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నందిపేట భాస్కర్ డిమాండ్ చేశారు మంగళవారం తెల్కపల్లి మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచే స్తున్న కూలీల పని ప్రదేశానికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి కూలీల డబ్బులు చెల్లించకుండా ఉంటే వారి కుటుంబం పోషణ ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ప్రభుత్వం కూలీలకు పని ప్రదేశంలో కనీస అవసరాలైనా మంచినీరు టెంటు వసతులు కల్పించాలని అన్నారు ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని విమర్శించారు వెంటనే కూలి డబ్బులు చెల్లించి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం 10 మంది తో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎలీషా ఉపాధ్యక్షులుగా గంగారాం చంద్రకళ కార్యదర్శి గోపాల వెంకటేశు సభ్యులు సుధాకర్ బంగారమ్మ మిద్దె రాముడు వెంకటమ్మ ఉషమ్మ జంగచారి లక్ష్మీ దేవమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ పై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి -ఆశా వర్కర్ల నిరసన



**పాలమూరు మేజర్ న్యూస్ :** జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై అత్యాచారం జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ ఆశా వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో ఆశ వర్కర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, సాధన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కిల్లె గోపాల్ మాట్లాడుతూ జగిత్యాలలో ఆశ వర్కర్ విధులు నిర్వహించుకొని ఇంటికి వస్తున్న సందర్భంలో దారిలో దుండగులు కాపు కాసి అత్యాచారం చేయడం అత్యంత దుర్మార్గమని, ఘటనపై నేటి వరకు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం సిగ్గుచేట న్నారు. మళ్లీ ఇలాంటి పునరావృతం కాకుండా ఇప్పటికైనా పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులని ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని,ఆశ వర్కర్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని,నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ జి.రాజ్ కుమార్, భాగ్య, భువనేశ్వరి, మహాలక్ష్మి, నిర్మల, వెంకటేశ్వరమ్మ, ఖాజాబీ, విజయలక్ష్మి, వెంకటమ్మ పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత : ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** మానవ హక్కుల పరిరక్షణ అంటే ప్రజలకు రాజ్యంగం చట్టం ద్వారా కల్పించిన హక్కులను కాపాడటం అనీ,మానవ హక్కులు అనేవి జాతి, లింగం, మతం, భాష జాతీయత వంటి వాటితో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికి జన్మత సంక్రమించే హక్కులుగా భావించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు జిల్లా కేంద్రంలోని తరుణి ఫంక్షన్ హాల్లో మానవ హక్కుల పరిరక్షణ మరియు బాధ్యతలకు గురించి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకోసం భారతదేశంలో జాతీయ మానవ హక్కుల కమీషన్ ఉందని ఆయన తెలియజేసారు. మానవ హక్కుల పరిరక్షణకు చట్టాలు రూపొందించడంజరిగిందని, మానవు హక్కుల పరిరక్షణ బిల్లు 2019లో ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలుపారు.భానిసత్వం హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని, విద్యహక్కులు, సమానత్వం న్యాయంకోసం పోరాటం చేయడమే మానవ హక్కుల పరిరక్షణగా భావించాలని ఆయన తెలియజేసారు.నేడు విద్యాలయాలు అంటే చదవడం రాయడం నేర్పే స్థలంగా అనుకుంటున్నాం.సమగ్ర అనుభవానికి సంబంధించిన విషయాలను నైపుణ్యాలను నేర్పేదే విద్యాలయాలుగా భావించాలని విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజ పరిణామాలను గ్రహించాలని మానవ హక్కులను బాధ్యతలను తెలుసుకొవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఇంచార్జ్ కొమ్ము అగిరప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మె%శీ%బర్ పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు సి. విశ్వ%శీ% బాబు, ఉపాధ్యక్షుడు జి.ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్ల శైలన్ కుమార్, ప్రెస్ సెక్రటరీ జి.శివకుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొ్ట్రా బాలు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, ఆర్డీఎస్ ఎన్జీవో నిర్వాహకులు చిన్నమ్మ తామస్, సఖి కేంద్ర నిర్వాహకులు కవిత, జిల్లా జెండర్ స్పెషలిస్టులు శ్రీ వాణి, సలోమి , చిత్రకారుడు జి.టి.కృష్ణ మరియు విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కచ్చా లే అవుట్‌లో రాళ్ల తొలగింపు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలోని జమ్ములమ్మ దేవి ఆలయ సమీపంలో ఉన్న కచ్చ లేఅవుట్‌లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో సరిహద్దు రాళ్లను తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ ను ప్రకటించినప్పటికిని అమరచింతలో ఓ వెంచర్ యజమాని స్పందించకపోవడంతో ఆ కచ్చా లేఅవుట్‌లో జెసిబితో సరిహద్దు రాళ్ళను తొలగించినట్లు కమిషనర్ రవిబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా అక్రమంగా వెలసిన వెంచర్లలో రాళ్లను తొలగించుటకు చర్యలు చేపట్టామని రవిబాబు తెలిపారు.అదే విధంగా పట్టణంలోని అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేసుకున్న వాటిని కూడా తొలగిస్తామని ఆయన అన్నారు. వెంటనే కచ్చా లేఅవుట్ లోని ప్లాట్లను తక్షణమే క్రమబద్ధీకరించుకోవాలని ప్రజలకు ఆయన కోరారు. ప్రభుత్వం ప్రకటించిన ఈనెల 31 నాటికి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

## ఆన్లైన్ బ్యాంకు సేవలపై అవగాహన
### - ఆర్బిఐ ఆఫీసర్ మణికంఠ అజయ్



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని టైని టాయ్స్ ప్రైవేట్ పాఠశాలలో ఆన్లైన్ సేవలు మోసాలపై విద్యార్థులకు ఆర్బిఐ ఆఫీసర్ మణికంఠ అజయ్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వాటి గురించి వివరించారు ఏటీఎం రూపే కార్డు తను వాడి సమయాన్ని ఆదా చేసుకోవాలని తెలిపారు నగదు రహిత లావాదేవీలు డిజిటల్ లావాదేవీలు జరుపుకోవాలని మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని వెంటనే 1930 నెంబర్ కు కంప్లైంట్ చేయాలని తెలిపారు సామాజిక భద్రత పథకాలైన పిఎంజెజె బివై పిఎంఎస్ బివై ఏపీ వై అర్హులైన ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో చెల్లింపులు చేసే ముందు జాగ్రత్త వహించాలని అపరిచిత లింకులు కలిగి ఉన్న ఎస్ఎంఎస్ ఈ మెయిల్స్ వెంటనే డిలీట్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్బిఐ బ్యాంకు ఆఫీసర్ హర్షవర్ధన్ ఏ స్వామి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు యాదవ్ ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ బి సురేష్ రెడ్డి పాఠశాల కరస్పాండ్ జిల్సన్ విద్యార్థులు ఖాతాదారులు గ్రామస్తులు మహిళలు

## స్పాంజ్ ఐరన్ కంపెనీకి తక్షణమే ముయించండి
### - బిజెపి రాష్ట్ర నాయకులు సభావత్ శ్రీనివాస్ నాయక్
### - బిజెపి మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్



**రాజాపూర్ మేజర్‌న్యూస్.** మండలంలోని గుండ్ల పొట్లపల్లి స్పాంజ్ ఐరన్ కంపెనీని వెంటనే ముగించాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న కంపెనీని శాశ్వతంగా బంద్ చేసి స్థానికులకు నష్టపరిహారం కల్పించాలని, నాగర్ కర్నూలు జిల్లా,కోరుకొండ,రెడ్యా తాండకు వచ్చిన ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కి కలిసి గత 15 సంవత్సరాలుగా రంగారెడ్డి గూడా,కల్లేపల్లి, దీని ప్రభావం 5 కిలోమీటర్ వరకు చూపిస్తుంది.ప్రజలు గతంలో ఆరోగ్య సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది.తక్షణమే ఈ కంపెనీని ఎలాగైనా ముగించాలని ఇప్పటికే చాలామంది అనారోగ్యంతో చనిపోయారని,చాలామంది స్త్రీలు గర్భం దాల్చిన తర్వాత అబార్షన్లు అవుతున్నాయని వివరించడం జరిగింది.ప్రభుత్వనికి ఇప్పటికీ ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఎలాగైనా నిర్ణయించాలని ప్రదేయ పడ్డారు,బిజెపి రాష్ట్ర నాయకులు సభావత్ శ్రీనివాస్ నాయక్,మండల అధ్యక్షులు ఆనంద్ ఉన్నారు.

# మహిళలపై దాడులను ఆపడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి
### -అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మహిళలపై జరుగుతున్న దాడులను ఆపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత విమర్శించారు మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె ముఖ్యవక్తంగా హాజరై ప్రసంగించారు. మహిళలపై హింస, దాడులు ,అత్యాచారాలు ,హత్యలు పెరిగిపోతున్నాయని నేరస్తులకు కఠిన శిక్షలు వేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో సహకరించడం లేదని విమర్శించారు. మణిపూర్ లో మహిళను వివస్త్రాలను చేసి రోడ్డుపై ఊరేగించారని సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించడం లేదని విమర్శించారు . బాలికలకు ఉచిత విద్యా ఉచిత ఉచిత వైద్యం అందించనుల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు . అంగన్వాడీ, ఆశా, ఉపాధి కూలీ తదితర శ్రామిక మహిళలకు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని విమర్శించారు. మహిళా సాధికారత సమానత్వం అందించాలని డిమాండ్ చేశారు పురుషుడితో సమానంగా మహిళను ఎదిగేందుకు ఈ సమాజం, ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. మహిళను తక్కువ చేసి చూసే వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మహిళ ఒంటరిగా తన పని తాను చేసుకుని క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకొని పరిస్థితులు ఇంకా లేవని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సదస్సుకు మహిళా సంఘం జిల్లా నాయకురాలు సత్రీనా అధ్యక్షత వహించగా మహిళా సంఘం నేతలు గుండెగారి రాజేశ్వరి బాలమణి అమృతమ్మ ప్రజా సంఘాల నాయకులు వెంకట్రామిరెడ్డి, గోపాల్,బాల్ రాం , అంజిలయ్య గౌడ్, చంద్ర శేఖర్ సార్ కాశప్ప,నరహరి పవన్,తదితరులు మాట్లాడారు .ఈ సదస్సులో మహిళా సంఘం నాయకులు దానమ్మ, లలితమ్మ కృష్ణవేణి ,కవిత , ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు . తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేశారు

## డా. వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిదిలోని గడ్డంపల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు.ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మండలంలోని పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దాదాపుగా 135 మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా75 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో తన వంతుగా సహకారాన్ని అందిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం పరుచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి సేవా సమితి బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి హనుమంతు, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, రమేష్, రామాంజనేయులు, కురుమారెడ్డి, శివారెడ్డి, నాగరాజు నరేందర్,పరుశురాం, కొండప్ప, రాము, శ్రీహరి సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## డాక్టరేట్" అవార్డు పొందిన మాజీ ఎంపీటీసీ ఉస్కిల్ల వెంకట్రాములు




**దేవరకద్ర మేజర్‌న్యూస్:** స్వచ్ఛంద సేవాకార్యక్రమంలో ముందుండి గత పది.సంవత్సరాలుగా రాజకీయాల్లో గాని సమాజసేవలో గాని ఎంతోమందికి నిస్వార్థంగా మానవత్వ హృదయంతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివెందుకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ, యువతకు క్రీడలలో రాణించడానికి తనవంతుగా ఆర్థిక సాయం చేస్తూ, ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో ముందుండి సేవలందిస్తున్నటు వంటి వ్యక్తిని గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జి హెచ్ పి యు వారు "తమిళనాడు" రాష్ట్రంలోని "ఊటీ" సిటీలో గల "హెచ్,ఎ,డి,పిబిరిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్" హాల్లో "ఉస్కిల్ల వెంకట్రాములు" "డాక్టరేట్" ప్రదానం సోమవారం నాడు చేయడం జరిగింది. వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" వ్యవస్థాపక చైర్మన్ డా.పి.మన్యుయల్ . వైస్ ఛాన్సర్ ఫార్మర్ జడ్జ్ డా.కె.వెంకటేషన్ డైరెక్టర్. డా.ఎం.రామచంద్ర జాయింట్ డైరెక్టర్ డా. ఆరిఫుద్దీన్ తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ కె.సంపత్ ఊటీ ఎమ్మెల్యే.ఆర్.గణేష్. కౌన్సిల్ మైన్మర్ ప్రొఫెసర్.డా.జె.రంగరాజన్ , డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.మనోహర్ కోయంబత్తూర్ రిటైర్డ్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రన్ ఇండియా ఎర్త్ క్లాసిక్ విన్నర్ డా. జయ మహేష్ గారు, మైన్మర్ డిబియు ఇంటర్నేషనల్ కాలేజ్ చైర్మన్ టిన్ జాన్ క్యావ్ . గ్రీన్ వాలే ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వి.ఆర్.ద్రావీయం .డైరెక్టర్ ఫ్లీన్ట్ మార్ హన్, ఇండియన్ ఇంప్రూవ్మెంట్ ట్రస్ట్ జాయింట్ డైరెక్టర్ డా.కె.వలర్ మాతి ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్ సౌత్ ఇండియా డైరెక్టర్ ఎ.రామకృష్ణ పాండిచ్చేరి పోలీస్ ఎస్పీ డా.ఎన్.రామచంద్రన్. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డా.కె.సుకుమారా మరియ ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## కుంపు పోటీలలో బంగారు,వెండి కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్** మార్చి 9న రంగారెడ్డి జిల్లా కొత్తూరు ప్రాంతంలో నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుంపు పోటీలు నిర్వహించడం జరిగింది.నారాయణపేట జిల్లా నుండి విద్యార్థులు పాల్గొని బంగారు వెండి , కాంస్య పథకాలతో పాటు. గ్రాండ్ ఛాంపియన్స్ కూడా గెలవడం జరిగింది. అసమాన క్రీడలు ప్రదర్శించి బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు బీ.మాయ, దీక్షిత, నీ హాల్, కే. వర్షిత్, వీక్షిత. వెండి బతకాలు సాధించిన విద్యార్థులు అక్షిత, వంశీకృష్ణ, కాంస్య పథకాలు సాధించిన వారు సంతోష్, నీతో, మొబీనా లో అసమాన క్రీడలు ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కరాటే చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్ అన్నారు.ఈ కరాటే స్పోర్ట్స్ కోటాలో ఉండడం చాలా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్,సలీం, కరాటే మాస్టర్లు ధరణి, ధనుష్, క్రిష్ణాంగి దీక్షిత, అక్షయ, హర్షవర్ధన్, శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13,న, ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ ,** గ్రామీణ క్రీడ అయినా కబడ్డీ పోటీల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకు మండలంలోని కురుమూర్తి గ్రామంలో ఈనెల 13న మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి స్మారకార్థం, వీర హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్ల నిర్వాహకులు భాస్కర్ గౌడ్, రాజు నాయుడు, అంజి లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలను గురువారం ఒక్కరోజు మాత్రమే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కబడ్డీ పోటీల్లో ప్రతిభ సాధించిన క్రీడాకారులకు మొదటి బహుమతి 10 వేలు, రెండవ బహుమతి 7 వేలు, మూడవ బహుమతి 5 వేలు, నాలుగవ బహుమతి 3 వేలతోపాటు షీల్డ్ లను అందజేయనున్నట్లు వారు తెలిపారు.పూర్తి వివరాలకై ఫోన్ నెంబర్ 9603354369, 9182871213,9000249470 లకు సంప్రదించాలని వారు తెలిపారు .ఈ క్రీడా పోటీలలో నిబంధనలు వర్తిస్తాయని వారు తెలిపారు.ఆసక్తి ఉన్న కబడ్డీ క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు.

## వేధింపులు ఉన్న చోట షీ టీం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా షీటీం ఇంచార్జి విజయ లక్ష్మి ఆద్వర్యం లో మంగళవారం పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం మరియు భరోసా గురించి అవగాహన సదస్సు.నిర్వహించారు ఈ మధ్య కాలంలో ఇంటి దగ్గర ఉంటున్న ఒంటరి ఆడవారి పై అగా ఇత్యాలు జరుగుతు న్నాయి విద్యార్థులు ఇంస్టాలో పరిచయాలు ఆకర్షణ కు గురై మోసపోతున్నారు, విద్యార్థులు చదువులపై శ్రద్ధ పెట్టాలి.. ఆకతాయి లు వేదింపుల కు గురిచేస్తున్నారు. విద్యార్థినులు ,మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలనీ విజయ లక్ష్మి అన్నారు, మహిళల ను విద్యార్థిలను ఏవరు వేధింపుల కు గురిచేసిన వారి ఆట కట్టించి ఫిర్యాదు లు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము, తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటం లో పడుతున్నారు జాగ్రత్తగా ఉండాలి అంటూ పోక్సో చట్టం గురుంచి మరియు భరోసా సేవల గురుంచి విద్యార్థుల కు వివరించారు.. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని జిల్లా షీ టీం ఇంచార్జి విజయ లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేఖ , షీ టీం మెంబెర్ వెంకటయ్య, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు, భరోసా టీం మెంబెర్స్ జ్యోతి,రాధిక పాల్గొన్నారు.

## ఉపాధి పని దినాలను పెంచాలి

### సిపిఎమ్ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి



**వీపనగండ్ల. మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనులను పెంచి కూలీలకు కనీస కూలి డబ్బులు అందేలా చూడాలని సిపిఎమ్ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వీపనగండ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ఉపాధి కూలి డబ్బులు సకాలంలో అందక పోగ నామమాత్రంగా రూ. 100నుంచి 150రూపాయలు మాత్రమే కూలి డబ్బులు అందుతున్నాయని కూలీల ద్వారా తెలిసిందని ఆయన అన్నారు. మండుటెండలో పనిచేస్తున్న కూలి ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేవని కనీస సౌకర్యాలు కల్పించి వేసవి తీవ్రత దృశ్య పనుల దగ్గర ఓఆర్ స్ ప్యాకెట్లు ఉంచాలని ఆయన కోరారు. కనీస కూలి డబ్బులు 500చెల్లించి పనిదినాలను 200లకు పెంచలన్నారు. పరిశీలన కార్యక్రమంలో గ్రామ నాయకులు ఈశ్వర్. మిద్దెశ్రీను. ఆశన్న. నరసింహ. రఘు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మస్తీపూరులో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని మస్తీపూరులో సిసి రోడ్ల నిర్మాణంకై 70 లక్షల రూపాయల నిధులతో మంజూరైన రోడ్లకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం కు ప్రత్యేక నిధులను మంజూరు చేశారని వాకిటి శ్రీహరి తెలిపారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కురుమన్న, కాంగ్రెస్ నాయకులు మునిస్వామి, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

## 17 వార్డు బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో ఏండ్లుగా పరిష్కారం గాని సమస్యలను తీర్చాలని కాలనీవాసులందరూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ దీక్షలను ప్రారంభిస్తూ మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 సంవత్సరంలో ఏర్పడిన బీసీ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి. పరిష్కారం కోసం గత పాలకులు ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదు. కాలనీకి రావలసిన దారికి అడ్డంగా ప్రైవేటు వ్యక్తులు గోడలు కట్టిన పట్టించుకునే వారు లేరు. దారి లేక ఇబ్బందులు పడుతున్నాము అదేవిధంగా ఇప్పటివరకు ఇల్లు కట్టుకొని జీవిస్తున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదు అధికారులను అడుగుతే ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. సొంత ఇల్లు ఉండి నెంబర్ లేక అడ్రస్సు లేకుండా ఉన్నాం కాబట్టి వెంటనే ఇంటి నెంబర్లు ఇవ్వాలని కోరుతున్నాం. అదేవిధంగా కాలనీలో సిసి రోడ్లు లేవు చిన్నపాటి వర్షం పడిన బురదమయం అవుతుంది నడవడానికి కూడా రావడం లేదు కాలనీలో అనేకమంది కిందపడి ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకోవడం లేదు కాబట్టి కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు నాలుగు సంవత్సరాలుగా కనెక్షన్ ఇచ్చారు కానీ నీటిని ఇవ్వడం లేదు కాబట్టి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు సగం చేసి వదిలేసారు కాబట్టి వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాం. అదేవిధంగా కాలనీలో అంగన్వాడీ కేంద్రం లేదు హెల్త్ సెంటర్ లేదు చెత్త బండి రాదు మురికి కాలువలు తీసిన నెలలు తరబడి వాటిని తియ్యరు నిత్యం రోగాలకు నిలియంగా మారిన కాలనీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే తక్షణమే కాలనీ సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారుఈ కార్యక్రమంలో కాలనీ పరిరక్షణ కమిటీ నాయకులు రమేష్ అంబేద్కర్ బాలు గోపాల్ వెంకటయ్య రవి నిరంజన్ తిరుపతయ్య హేమలత అమృత రాజేశ్వరి రాములమ్మ రేణుక పర్వీన్ బేగం జ్యోతి ఈశ్వరమ్మ ఈ దీక్షులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ జిల్లా నాయకులు పోదిలి రామయ్య అశోక్ శివ వర్మ తార సింగ్ మధు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకటికల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చెయ్యాలి

### - హైదరాబాద్‌లో మహాసభకు తరలివెళ్ళిన ఆరెకటికలు



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** ఆరెకటికల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు నేడు హైదరాబాద్ లో జరుగనున్న ఆరెకటికల మహాసభకు అచ్చంపేట నుండి భారీ సంఖ్యలో బయల్దేరిన ఆరెకటికలు ఈ సందర్భంగా ఆరెకటికల సంఘం తాలూకా అధ్యక్షుడు మండికారి లక్ష్మణ్ జీ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల్లో చాలా దీనస్థితిలో బతుకీడుస్తున్న ఆరెకటికల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు అన్ని రంగాల ప్రజల అభివృద్ధితో రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని తెలిపారు కార్యక్రమంలో లింగాకారి బాలాజీ, జహంగీర్ జీ,కమలేకర్ నాగేశ్వర్ జీ, ఖాజాజీ, ధర్మాజీ, శంకర్ జీ,గంగాజీ, మల్లాజీ,సందీప్,మండికారి శంకర్ జీ తదితరులు సమావేశానికి హాజరయ్యారు

## జిల్లాలో ప్రభుత్వం ద్వారా జరుగుచున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళ వారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పరిషత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో పనుల పురోగతి పై కలక్టర్ సమీక్ష నిర్వహించారు. సి.సి.రోడ్లు, పంచాయతీ కార్యాలయ భవనాలు, పాఠశాలల నిర్మాణం, మరమ్మతులు, అంగన్వాడి భవనాల్లో మౌలిక సదుపాయాలు తదితర పనుల పురోగతి పై పంచాయతీరాజ్ , ఈ.డబ్లు. ఐ.డి.సి. ఇంజనిర్లతో సమీక్ష నిర్వహించారు. వచ్చిన నిధులను ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపల ఖర్చు చేయాలని సూచించారు. పనులు త్వరగా పూర్తి చేయడమే కాకుండా చేసిన పనులకు యం.బి.లు పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపు కనీసం 15-16 కోట్ల పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశించారు. అనంతరం పి.యం.శ్రీ నిధులతో జిల్లాలోని కే.జి.బి.వి, సంక్షేమ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనుల పై సమీక్ష నిర్వహించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. ఆర్డీఓ ఉమాదేవి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, విద్యా శాఖ అధికారి సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మంగళవారం శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై బోధన చేశారు. ప్రధానోపాధ్యాయురాలిగా ఎ.కీర్తన, జిల్లా విద్యాధికారిగా ఎస్. శ్రీకాంత్, మండల విద్యాధికారిగా జి.నవ్య శ్రీ వ్యవహరించారు. మొత్తం ఇరవై మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అందంగా ముస్తాబై వచ్చిన నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాఠశాల ప్రాంగణం కిటకిటలాడింది. పాఠ్యాంశ బోధనలో ఆకర్షణీయమైన బోధనోపకరనాలు ఉపయోగించి వినూత్న పద్ధతులను ఉపయోగించి బోధించారు. నేటి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాలు అత్యుత్తమ బోధన అందించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి ఎం. కీర్తన, ద్వితీయ బహుమతి ఎస్. రిషిత, తృతీయ బహుమతి సి.అంజలి అందుకున్నారు. మిగతా ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీరంగాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రవిందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్‌రాజు, వసంతపురం రాజు , దామోదర్ బాబు, చిన్న స్వామి, శ్రీమతి సమ్రీన్ బేగం, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి తస్లీమ్ బేగం, ప్రీ ప్రైమరీ సిబ్బంది శ్రీమతి ప్రకృతమ్మ, రత్నమాల పాల్గొన్నారు.

## మండల గౌడ సంఘం అధ్యక్షునిగా అల్వాల నర్సన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**శ్రీరంగపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపూర్ మండల గౌడ సంఘం కమిటీ సభ్యులు అందరూ మంగళవారంరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని, ఈ సమావేశంలో శ్రీరంగాపూర్ గౌడ సంఘం సభ్యులు గతంలో ఉన్న కమిటీని తిరిగి నూతన అధ్యక్షుడు అల్వాల నర్సన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా నీరుగంటి వెంకటేశ్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా ,మధుమోహన్ గౌడ్, నీరు గంటి బాల గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ రామన్ గౌడ్ వెంకటాపూర్, కోశాధికారిగా సనేం మేఘనాథ్ గౌడ్, కార్యవర్గ సభ్యుడిగా రామన్ గౌడ్ నగరాల, పి రాజా గౌడ్ తాటిపాముల ,మరియు నరేందర్ గౌడ్ నాగరల ,బి రామన్ గౌడ్ షేర్ పల్లి, ఎస్ ఎలా గౌడ్ వెంకటాపూర్ ఎస్ ప్రభాకర్ గౌడ్ వెంకటాపూర్, నిరంజన్ గౌడ్ నాగరల్ల వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ ప్రచార కమిటీ కార్యదర్శి ఎస్ దామోదర్ గౌడ్, ఎస్ మహేష్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## నూతన పాలడైరీ ప్రారంభం : మాజీ సర్పంచ్ చాంది నరసింహ నాయక్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** నింగవ్మగుండా తాండలో దేగవత్ రవి నూతన అమూల్ పాల డైరీనీ ప్రారంభించిన మాజీ సర్పంచ్ చాంది నర్సింహ నాయక్, యువత అనునిత్యం అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. అభిమన్యు యువసేన సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంబించిన భాజపా నాయకులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మంగళవారం మిడ్జిల్ మండలంలోని వస్పుల గ్రామంలో బీజేపీ మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవింద్ నాయక్ మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు ఆంజనేయులు, వాసుదేవ్, ఎస్సి మోర్చా సురేందర్ నాయక్, అంజి, బరితే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** పలుగుగుట్ట తాండాలో జటావత్ వాలి(75) అనారోగ్యంతో మరణించారు, మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ,ఆర్థిక సహాయం యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఫోన్ గుర్తించి బాధితలకు అప్పగింత




**గోపాలపేట మేజర్‌న్యూస్:** పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సిఈఐఆర్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వనపర్తి పట్టణానికి చెందిన రమేష్ అనే వ్యక్తి దాదాపు 6 నెలల క్రితం తన సెల్ ఫోన్ పోగొట్టుకుపోయిందని గోపాల్పేట పోలీస్ స్టేషన్లో అప్పట్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితుడికి మంగళవారం నాడు అందజేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు మండల కేంద్రంలో చెందిన రాము తన సెల్ ఫోను మార్చి 14 2023 రోజున సెల్ ఫోన్ పోగొట్టుకుపోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు

## ఈనెల 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి

### - జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ



**మక్తల్ మేజర్ న్యూస్** ఈనెల 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ మణికంఠ అన్నారు. పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ మాట్లాడుతూ ఈ నెల 14న పిఠాపురం చిత్రాడలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగబోయే 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని, మక్తల్ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జనసేన శక్తిని చూపించాలని పిలుపునిచ్చారు. రామన్ గౌడ్, శ్రీను, అదిశేషులు, మోహన్, భీమేష్, వెంకటేష్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీడబ్ల్యూసీ ప్రత్యేక అహ్వానితులు వంశీచంద్ రెడ్డి



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లి పంచాయతీలని పడమటితండాకు చెందిన కొర్ర రాజునాయక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న సీడబ్ల్యూసీ ప్రత్యేక అహ్వానితులు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి రాజు నాయక్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలుక అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, కాంగ్రెస్ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్ ,పాండునాయక్, కూమార్సెంగ్, గోపి, రాములు, గోపాల్, లక్మణ్, సురేష్, దేవేందర్, రవి భాస్కర్, మణిపాల్, రమేష్ రాజేష్ తదితరులున్నారు.

## రిసెప్షన్ వేడుకలో మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహులు కుమార్తె పరిమళ వెడ్స్ శివకృష్ణ ల రిసెప్షన్ వేడుకకు మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ నరసింహులు,శ్రీరాములు,ముని మౌర్య,సిద్దు,కామేష్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కోల్పూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు టీచింగ్ ఉపకరణలతో చాలా చక్కగా బోధించడం జరిగింది. కలెక్టర్‌గా పి. గణేష్, డిఇఓగా ఎం. తిరుపతి, ఎంఈఓగా నరేష్, ప్రధానోపాధ్యాయులుగా తనుశ్రీ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. తిమ్మన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నెహ్రా బేగం, టీచర్స్ నిహారిక ,సోనీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## ఈనెల 13న టెన్నికైట్ రింగ్ బాల్ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్** జిల్లా టెన్ని కైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న ఉదయం 9 గంటలకు పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో సీనియర్ మహిళలకు , పురుషులకు టెన్నికైట్ రింగ్ బాల్ పోటీలు నిర్వహించి క్రీడా ప్రతిభను చాటి గెలుపొందిన విజేతలను ఈ నెల 15 నుండి 16 వరకు హనుమకొండలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని ప్రధాన కార్యదర్శి బి. దీప ,నిర్వహణ కార్యదర్శి ఎస్ .రమేష్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొను మహిళలు, పురుషులు , క్రీడలలో ఆసక్తిగల బాలబాలికలు తమ ఆధార్ కార్డు, బోనఫైడ్ ,మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో, క్రీడా దుస్తులు ధరించి పాల్గొనాలని బి. దీప తెలిపారు. విశ్రాంత పి ఈ టి బి . గోపాలం, పిఈటి లు అమ్రేష్, దామోదర్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌పై నుంచి కిందపడి వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్** కమ్మరి శ్రీనివాసచారి(40)అనే వ్యక్తి తనమోటార్ సైకిల్‌పై నుంచి కిందపడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పత్తేపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పత్తేపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసచారి గత నెల 27వ,తేదీన మహబూబ్ నగర్ కు వేళ్ళి తిరిగి పత్తేపూర్ వస్తుండగా కాకర్ల పహాడ్ దాటిన తర్వాత తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడం వలన తలకు,కాళ్లకు బలమైన గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రిలో తీసుకెళ్లగా,మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శ్రీనివాసచారి తమ్ముడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదలకు అండ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సీఎం సహాయనిది పేదలకు అండ అని ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ అన్నారు తెలకపల్లి మండల పరిధిలోని గౌతమ్ పల్లి గ్రామానికి చెందిన మల్లయ్య కు 28 వేల సీఎం రిలీఫ్ పండు మంజూరు అయినది కార్యక్రమంలో నాగర్కర్నూల్ మాజీ ఎంపీపీ కోటయ్య తెలకపల్లి మాజీ ఎంపీపీ బండ పర్వతాలు రఘు మా రెడ్డి పాల్గొన్నారు

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్వెంటనే విడుదల చేయాలని, జరగబోయే అసెంబ్లీ సమావేశంలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్ మహాబూబ్‌నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి కివినతిపత్రం అందజేశారు. మంగళవారం వారు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా 8,250 కోట్లు రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయి ఉన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటుపడిపోతుందని, ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో తగిన వసతుల కల్పనకు గాను విద్య రంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నందు, బన్నీ, ఈశ్వర్ రమేష్ ఉన్నారు.

## మాజీ మంత్రి ఇంట్లో ఘనంగా మహిళా దినోత్సవం

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండలం కేంద్రం లోని రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి దివంగత నేత కమతం రామ్ రెడ్డి నివాస గృహంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాజీ మంత్రి సతీమణి కమతం భారతమ్మ కేక్ కట్ చేసి గ్రామంలో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందు గాను గ్రామ పారిశుద్ధ కార్మికులకు మరియు కరోనా సమయంలో బాంధవుల ఆదుకున్న ఆశ వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు అలాగే జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలందరికీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దుర్గా భజన మహిళా మండలి సభ్యులు వెంకటమ్మ మణిమాల మమతమ్మ మాజీ ఎంపీపీ అనురాధ శేరి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పియులో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ - వీసీ జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 27 మరియు 28 తేదీలలో రీసెర్చ్ మెథడాలజీ ,ప్రాజెక్ట్ వర్క్ పై కార్యశాల నిర్వహిస్తామని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వీసీ ఆచార్య శ్రీనివాస్ రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్పలు కలిసి బ్రోచర్ ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మరియు ప్రాజెక్టు వర్క్ చేసే విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా మధుసూదన్ రెడ్డి, కన్వీనర్ డా అర్జున్ కుమార్, కో కన్వీనర్ డా నాగసుధ, అధ్యాపకులు డా జావీద్ ఖాన్, డా అరుంధతి, గాలన్న, విజయ్ పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఫలితాలలో...
## ఎంవీ రామన్ హై స్కూల్ పూర్వ విద్యార్థి ప్రతిభ



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** అత్యంత ప్రతిష్టాత్మక గ్రూప్ -1 మెయిన్స్ పరీక్ష ఫలితాలలో ఆత్మకూర్ ఎం.వీ రామన్ హై స్కూల్ పూర్వ విద్యార్థి సత్తా చాటారు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ఎం.వీ రామన్ హై స్కూల్ లో విద్యనభ్యసించిన మండ్ల పవన్ కుమార్ గ్రూప్ -1 మెయిన్స్ లో రాణించారు. 535 మార్కులకు గాను 510 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన మండ్ల వెంకటస్వామి, పుష్ప లత దంపతులు పోలీస్ ఉద్యోగంలో భాగంగా ఆత్మకూర్ లో నివాసం ఉన్నారు. ఈ సందర్భంగా మండ్ల పవన్ కుమార్ నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఎంవీ రామన్ హై స్కూల్లో చదువుకున్నాడు. ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణ కాలేజీలో పూర్తిచేసిన పవన్ ఎన్ఐటి వరంగల్ లో ఇంజనీరింగ్ చదివారు. ఇదిలా ఉండగా గ్రూప్ -1 మెయిన్స్ లో పవన్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరచడం పట్ల ఎం.వీ రామన్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆస్నీ శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ధ్యానం, యోగ ను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి - గద్దె ఆంజనేయులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు ప్రత్యేకంగా రెండు రోజులుగా ధ్యానం యోగా పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె ఆంజనేయులు మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధన తో తమ ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అన్నారు. ధ్యానం చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ప్రశాంత లభిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వర్తించగలమని తెలిపారు. కావున ధ్యానాన్ని యోగాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. మనమందరం కలిసికట్టుగా జీవితాలను మార్చుదాం అని ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఒక గంట ధ్యానం, యోగ చేయాలని ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి, నియ నిబంధనలు తదితర అంశాల గురించి పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ లు రాజు, నరసింహ జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి విద్యార్థుల ఫ్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించిన డిసిసిబి సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గూడెం దొడ్డి గ్రామంలో నడుస్తున్న తెలంగాణ స్టేట్ బిసి రె ని డె న్స్ య ఒ ల్ అ ల ం ఎ్ రా ం్ పాఠశాలను డిసిసిబి సెక్రెటరీ ప్రతాపరెడ్డి సందర్శించడం జరిగింది. సందర్శనలోలో భాగంగా 10వ తరగతి గణితం ప్రీఫైనల్ పరీక్షలను జరుగుతున్న విధానాన్ని పరిశీలించడం జరిగింది. మెయిన్ ఆన్సర్ షీట్ పైనా,ఓయంఆర్ పైనా నంబర్ వేయక పోవడము గమనించి, నిబంధన ప్రకారం ప్రీ ఫైనల్ నిర్వహించాలని సూచించడము జరిగింది. అలాగే ఓఎంఆర్ ఉపయోగించే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ప్రిన్సిపాల్ మరియు సిఆర్పి నర్సింలు పాల్గున్నారు.

## గ్రూప్2లో కల్వరాల యువకునికి రాష్ట్ర 17వ ర్యాంక్



**వీపనగండ్ల. మేజర్** న్యూస్:గ్రూప్2ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంక్ వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన యువకుడు జనుంపల్లి అజయ్ కుమార్ రెడ్డి సాధించినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. మారుమూల మండలం మారుమూల గ్రామ యువకుడు రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ తోపాటు ఉమ్మడి జిల్లా స్థాయిలో గ్రూప్2లో మొదటి ర్యాంక్ సాధించినట్లు గ్రామస్తులు తెలిపారు. యువకుని పట్టుదల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అల్లాహ్ పై విశ్వాసం ఉంచి స్వచ్ఛమైన మనస్సుతో రంజాన్ ఉపవాస దీక్షలు

**- ఎండ తీవ్రతలో కూడా చిన్నారులు సైతం రంజాన్ ఉపవాస దీక్షలు**

**- ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ప్రతిరోజు తరాభి నమాజులలో హాఫీజ్ లచే భోధనలు**

**- కాంతులతో ముస్తాబైన మజిదులు..**

**-హిందూ ,ముస్లింలు అన్నదమ్ముల కలిసి మెలిసి ఇఫ్తార్ దావతులు నిర్వహిస్తున్నారు.**



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల పరిధిలోని వడియాల్ ,బోయినపల్లి ,రాణి పేట ,వల్లభురావు పల్లి , మసిగుండ్లపల్లి గ్రామల మజీద్‌లలో ప్రతిరో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైంది రంజాన్ మాసం. మార్చి నెలలో 2 వ తేదీ ప్రారంభం అయినప్పటి నుండి ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయిన వరకూ ఉపవాసం ఉండి.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఉపవాస దీక్షను విరమించడానికి ,ఉపవాస దీక్ష ప్రారంభించే ముందు సెహరి, ఇఫ్తార్ నిర్వహిస్తున్నారు. రోజా ముగిసిన తర్వాత ఈదుల్ ఫితర్ జరుపుకుంటారు. రంజాన్ పండుగ వెనుక మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం రంజాన్. నెలవంక కనిపించిన తర్వాత నుంచి ఉపవాస దీక్షలు చేపడతారు. ఇస్లాం క్యాలెండర్‌లోని 9వ నెల రంజాన్. ఈ నెలలో ముస్లిం సోదరులు ఆడ ,మగ అనే తేడా లేకుండా చిన్నారులు ,మహిళలు ,వృద్ధులు, యువకులు సైతం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉపవాస కఠోర దీక్ష (రోజా) ఉంటారు. శాంతి, మార్గదర్శకత్వం కోసం ప్రార్థించడం, రంజాన్ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. దానధర్మాలు చేస్తారు. పండుగ అనేది ఓ మతానికి, కులానికి సంబంధించిందైనా దాని వెనుక అద్భుత సందేశం ఉంటుంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెబుతారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం. ఏదేమైనప్పటికీ, ఇస్లామిక్ క్యాలెండర్ చంద్రుడి కాలచక్రంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఉపవాస తేదీ సంవత్సరానికి మారుతుంది. ప్రారంభ, ముగింపు తేదీ నెలవంక దర్శనంపై ఆధారపడి ఉంటుంది. అల్లాహ్ పై విశ్వాసం ఉంచి స్వచ్ఛమైన మనస్సుతో ఉపవాస దీక్షలు కొనసాగుతున్నాయి . హిందూ ,ముస్లింలు అన్నదమ్ముల కలిసి మెలిసి ఇఫ్తార్ దావతులలు పాల్గొంటున్నారు.

## రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి మహిళకు రక్తదానం చేశామని వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గోబ్బుర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుదారం గ్రామానికి చెందిన చెన్నమ్మ గర్భసంచి ఆపరేషన్ కోసం సుధా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. రక్తహీనత కారణంగా ఆమెకు బ్లడ్ తక్కువగా ఉంది.వెంటనే ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం అని లేకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదం అని డాక్టర్స్ చెప్పడంతో బ్లడ్ కోసం అన్ని బ్లడ్ బ్యాంకు లలో ఎంత ఎంత వెతికిన లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గోబ్బుర్ మరియు ఫౌండేషన్ మెంబెర్ రాజు వెంటనే ఫౌండేషన్ మెంబెర్స్ అయినా ఆనంద్, అశోక్ డోనార్స్ తో న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంకు లో రక్త దానం చేశారు.ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర ఆధ్వర్యంలో నవీన్ గోబ్బుర్, ఫౌండేషన్ మెంబెర్స్ రాజు, ఆనంద్, అశోక్ , కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు

## రైతులకు అండగా బికేఎస్ : జిల్లా ఉపాధ్యక్షుడు శరణయ్య



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రైతులకు బి కే ఎస్ జెండా అండగా ఉంటుందని బి కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శరణయ్య అన్నారు. మంగళవారం దామరగిద్ద మండలం క్యాతంపల్లిలో భారతీయ కిసాన్ సంఘం ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు శరణయ్య స్వామి బికేఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యలు ఎప్పటిక ప్పుడు ఐక్యమత్యంగా పరిష్కరించ డంలో బి కే ఎస్ ముందుం టుందనీ అన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ ఆర్థిక సమస్యలు పంటల దిగుబడి సేంద్రియ వ్యవసాయము రెవెన్యూ సమస్యలు విద్యుత్ సమస్యలు నీటి సమస్యలు పై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం సస్య శ్యామలం కావాలంటే 69 జీవో ద్వారా నీటిపారుదల ఎత్తిపోతల పథకం ద్వారా త్వరలో నీటి సమస్య తిరనుందన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మనకు అవకాశమున్నదన్నారు. రైతు చైతన్యం కొరకు గ్రామ గ్రామాన పోరాడి సాధించుకున్న%శీ% సంఘటితంగా రైతుసమస్యలను పరిష్కరించడంలో మనమందరం ఐకమత్యంగా ఉండాలనీ అన్నారు. రాజకీ యాలు వేరైనా రైతులంతా ఒకటే అనే నినాదంతో రైతుల సంఘటితం కావాలనీ ప్రతినెల సమావేశం అయ్యి ఈ ప్రాంత గ్రామ సమస్యలను పరిష్కరించడానికి వేదికగా కూర్చుందాం అని గ్రామాన్ని సుభిక్షంగా ఆర్థికంగా ఉంచుకుందాం అన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశు,వెంకట్ ,గోపాల కృష్ణ, రాములు, శేఖర్, బుచ్చయ్య, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించాలంటే ఉన్నత లక్ష్యాలతో పాటు క్రమశిక్షణ,సంకల్పం, సాధన తో ము%శీ%దుకు వెళ్ళాలి - దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ స్థానిక బాల కిష్టయ్య క్రీడా ప్రాంగణంలో హాకీ క్రీడలో శిక్షణ పొందుతున్న వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులను అభినందించిన వనపర్తి నియోజకవర్గ కంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పైన కూడా దృష్టి సాగి%శీ%చేలా హాకీ క్రీడలో 50 మంది కి పైగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మరియు తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బొలమోని కుమార్ పాఠశాల జి.హెచ్.ఎం గురు రాజ్ ప్రోత్సాహంతో విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆటే ఊపిరి చదివే లక్ష్యంగా చేసుకుని ఉన్నత లక్ష్యాతో మరియు క్రమశిక్షణతో విద్యార్థులందరూ కూడా ఉన్నతమైన క్రీడాకారులుగా రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణించాలంటే ఏకాగ్రత, మనోధైర్యం చాలా అవసరమని తెలిపారు విజయం అనేది అంత సులువుగా రాదని సంకల్పం, లక్ష్యం మరియు సాధన తో పాటు గెలుపు ఓటమి సమానంగా స్వీకరిస్తూ ఎంచుకున్న లక్ష్యాన్ని వదలకుండా ఆశయ సాధనలో ఎన్నిసార్లు విఫలమైనా తిరిగి ప్రయత్నిస్తున్నప్పుడే విజయం చేకూరుతుందని తెలిపారు హాకీ క్రీడ్షారుడి గా , ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ప్రస్తుతం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రజా ఆధారణనా పొ%శీ%దుతున నంటే ఈ క్రీడా ప్రాంగణమే కారణమని చాలా గర్వం గా చెప్పుకుంటానని తెలిపారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి - మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 50 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చాంద్ బాషా, కాంగ్రెస్ నాయకులు నాగరాజుగౌడ్, రహెమతుల్ల, నల్గొండ శీను, తులసి రాజు, పరమేష్, వెంకట నరసింహారావు, మొగిలి గంగాధర్ గౌడ్, చికెన్ వెంకటన్న తదితరులు ఉన్నారు.

## ఈనెల 14న హెూలీ పండగ జరుపుకోవాలి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత సూచన మేరకు ఈనెల 13న రాత్రి 10 గంటల 36 నిమిషాలకు కామ దహనము 14న హెూలీ వేడుకలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా సహ కార్యదర్శి భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వాటికి భీమన్న, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహ సంయోజక్ పి. భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ శివ, ప్రఖండ గోరక్ష ప్రముక్ అనిల్,పట్టణ సాహ సంయోజక్ రామాంజనేయులు. గోరక్ష ప్రముక్ నాగరాజు. సాహ సంయోజక్ అక్షయ్. రాము. కృష్ణ. ఆకాష్. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష వృక్షశాస్త్రం ,గణితం,మరియు పౌరశాస్త్రం పేపర్ -1 పరీక్ష జరిగినది ఈ సందర్భంగా పరీక్షకు 367విద్యార్థులకు 06 గైహాజర్ అయినట్లు పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెంటెట్ సత్యనారాయణ మరియు డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలియజేశారు.

## పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**దేవరకద్ర మేజర్ న్యూస్:** .మండల కేంద్రంలోని మంగళవారం నాడు స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో వైద్యులు డాక్టర్ శరత్ చంద్ర వారి వైద్య బృందమ్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల లో స్కూల్ హెల్త్ హే స్క్రీనింగ్ లో భాగంగా దృష్టి లోపం ఉన్న పిల్లలకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.అని. వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో. దేవరకద్ర మెడికల్ ఆఫీసర్. స్కూల్ హెడమాస్టర్ ఆర్ బి ఎస్ కె .టీం వైద్యులు అండ్ పీహెచ్సి సిబ్బంది మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్:** చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన పోలీస్ అధికారి ఎర్ర గొల్ల జనార్దన్ జన్మదిన వేడుకలు సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలో. వారి నివాసం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# పందుల దోపిడి కేసును చేదించిన ఆత్మకూరు పోలీసులు

## - దోపిడీ కేసులో నలుగురి నిందితుల రిమాండ్
## - ఒక బొలేరో వాహనం, 90. వేల నగదు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
## - జిల్లా ఎస్పి రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట దగ్గర ఉన్న పందుల షెడ్డుపై ఆకస్మికంగా దాడి చేసి పందుల దొంగతనానికి పాల్పడిన నిందితులను పోలీసులు చాకచక్యంగా గుర్తించి అదుపులోకి తీసుకోని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో నీటి వసతి ఉన్నందున చెన్నయ్య అనే వ్యక్తి సెడ్డు వేసుకొని 73 పందులను పెంచుకుంటున్నాడు. అ క్రమంలో తేదీ. 16.02.2025 రోజున ఆత్మకూరు లోని చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి కింద ఉన్న పందులను నేరస్తులు బింగిదొడ్డి అంజి(ఏ 4), మాదిరే మహేష్ (ఏ 8) నందవరం7 బాలరాజు(ఏ 9) లు ముగ్గురు వచ్చి రెక్కి నిర్వహించారు. అక్కడ పందులు ఉన్నట్లు ఎరుకలి భీమన్న, కందేనతి సుంకన్నలకు సమాచారాన్ని చెరవేశారు. తేది. 17.02.2025 రోజున నేరస్తులు అందరు కలిసి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. ఎరుకలి సిద్దప్ప (ఏ 1) తన బొలెరో వాహనం తీసుకొని సింధానూర్ లో బయలుదేరి మార్గమధ్యలో ఎరుకలి అంజి (ఏ 2) ఎరుకలి నాగరాజు ఏ 3ను ఎక్కించుకొని ఎమ్మిగనూర్ కు వచ్చి అక్కడ ఎరుకలి భీమన్న, గుల్లి నాగరాజు, కందేనతి సుంకన్న, మదిరె మహేష్, హెూలిగుంది అంజి లు తేది 17.02.2025 రోజున అందరు కలిసి ఆ రోజు రాత్రి అందజ 01:10 గంటల సమయంలో ఆత్మకూరు లోని పందుల షెడ్డు వద్దకు వచ్చి 30 పందులను బొలెరోలో ఎక్కిస్తుండగా పందుల అరుపులు విని పందుల వద్ద కాపలాగా ఉన్న ఇద్దరు వ్యక్తులు నిద్రలోనుండి లేచి ఎవర్రా మీరు మా పందుల వద్ద ఏం చేస్తున్నారు. అని అరుస్తూ పందుల దగ్గరకు వస్తుండగా అప్పటికే బొలెరో బండిలో ఉన్న నేరస్తులు భీమ హెూలిగొంది అంజి మరియు, సుంకన్న మదిరె మహేష్ , సిరిగెరి నాగరాజు పందుల వద్దకు వస్తున్న ఇద్దరు వ్యక్తుల పైకి బొలెరో బండిలో వాళ్ళ వెంట తెచుకున్న గాజు సీసాలతో, రాళ్ళతో ఇద్దరి పైకి విసరగా ఇద్దరు వ్యక్తులకు కుడా బలమైన గాయాలు అయినాయి. వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ లను గుంజుకొని తీసుకొని పోతూ ఫోన్ లను మార్గమధ్యలో జూరాల డ్యాం లో పడేసి పందులను తీసుకొని సిద్ధప్ప అందరిని ఎమ్మిగనూర్ నందు వదిలిపెట్టి సిద్ధప్ప ఏ 1 బెంగుళూరు వెళ్లి 90,000/-రూపాయలకు పందులను అమ్ముకున్నాడు. ఇట్టి నేరస్తులు ఇంతకుముందు వనపర్తి జిల్లా ఏదుట్ల గ్రామం గోపాల్ పేట మండలం, దొడగుంటపల్లి గ్రామం పెద్దమందడి మండలంలో, గద్వాల జిల్లాలో అలంపూర్, శాంతినగర్, ఐజా, కర్నూల్ జిల్లలో మంత్రాలయం, ఎమ్మిగనూర్, నందవరం మాధవరం, కర్ణాటకలో బళ్ళారి, రాయచూర్, మస్కి, హుబ్లి, సిందనూర్ ఏరియాలలో పందుల దొంగతనం చేసినారు.

**నేరస్తులను పట్టుకున్న విధానం :** ఎస్పీ వనపర్తి డీఎస్పీ వనపర్తి పర్యవేక్షణలో ఆత్మకూరు సీఐ,శివకుమార్, అత్మకూరు ఎస్సై,నరేందర్, అమరచింత ఎస్సై,సురేష్, అధ్వర్యంలో వారి సిబ్బంది భీమయ్య, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం, క్రాంతి, మరియు టెక్నికల్ టీం గోవిందు, మురళి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తేది. 11.03.2025 నాడు ఉదయం అందా 10:00 గంటల సమయలంలో మళ్ళీ సిద్దప్ప (ఏ 1) యొక్క బొలెరో తీసుకొని హెూలిగుంది అంజి, సిరిగెరి నాగరాజు మరియు బింగిదొడ్డి అంజి అందరు కలుసుకొని దొంగతనం చేయడం కోసం అని అమరచింత వైపు వస్తుండగా మస్తీపూర్ దాటిన తరువాత చౌరస్తాలో పోలీస్ వారు వాహనాల తనిఖీ చేస్తుండగా వారిని గమనించి నేరస్తులు బొలెరో తిప్పుకొని పారిపోతుండగా పోలీసు వారు వారిని కొద్దిదూరం వెంబడించి పట్టుకొని ఇక్కడకు ఆత్మకూర్ సిఐ సార్ ఆఫీస్ దగ్గరకు పట్టుకొని వచ్చినారు. తరువాత పోలీస్ వారు అట్టి నేరస్తులను అందరిని వారి స్వాదీనంలోకి తీసుకొని విచారించగా నేరంను ఒప్పుకున్నారు.

***నిందితుల వివరాలు :***

ఏ 1సిద్దు యెరుకలి సిద్దప్పఅలియాస్ భజంత్రి తండ్రి దొడ్డ సిద్దప్ప, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: యెరుకలి, వృత్తి: పండ్ల వ్యాపారం మరియు పందుల మేత నివాసం ఇంద్రనగర్ కాలనీ, సిందనూరు గ్రామం మరియు కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా మండలం.

ఏ 2 యెరుకలి అంజి అలియాస్ ఆంజనేయులు తండ్రి లేట్ హన్మంతు, వయస్సు: 20 సంవత్సరాలు, కులం:ఎరుకలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, ఆధోని మండలం హెూలిగొండ గ్రామం.

ఏ 3 యెరుకలి నాగరాజు తండ్రి లేట్ దుర్గప్ప, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: యెరుకలి, వృత్తి: మేసన్ నివాసం కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా, సిరిగుప్ప మండలం సిరియేరి గ్రామం.

ఏ 4 యెరుకలి అంజి ఆంజనేయులు అలియాస్. బింగిదొడ్డి అంజి తండ్రి యెరుకలి నర్సిములు, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యెరుకలి, వృత్తి కూలీ మరియు పందుల వ్యాపారం నివాసం జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామం.

ఏ 5. యెరుకల్ భీమన్న అలియాస్ భీమా భీముడు తండ్రి వీరేష్, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యెరుకలి, వృత్తి సిల్వర్ గూడ్స్ వ్యాపారం, నివాసం యెమ్మిగనూరు టౌన్, కర్నూలు జిల్లా.

ఏ 6. గుల్లి నాగరాజు యార్కల నాగరాజు తండ్రి వై. మద్దిలేటి, వయస్సు: వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ఏరుకల, %హాఎె%: ప్రైవేట్ ఉద్యోగం నివాసం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, యెమ్మిగనూరు టౌన్, కర్నూలు జిల్లా.

ఏ 7. యమ్మిగనూరు మండలం కందనతి గ్రామం కందెనాథ్ సుంకన్న నివాసం (పరారీలో ఉన్నారు)

ఏ 8. మదిరె మహేష్ నివాసం మదిరె గ్రామం కౌతాళం మండలం, కర్నూలు జిల్లా. (పరారీలో ఉన్నారు).

%ూ%9. నందవరం బాలరాజు యెరుకుల బాల రాజు తండ్రి %%. యల్లప్ప, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: యెరుకలి, వృత్తి: సిల్వర్ గూడ్స్ వ్యాపారం %a% పందుల పెంపకం నివాసం నందవరం గ్రామం మరియు మండలం. కర్నూలు జిల్లా.

ఏ 10. గోనెగండ్ల సతీష్ యెరుకలి సతీష్ తండ్రి . రంగముని, వయస్సు: 19 సంవత్సరాలు, కులం: యెరుకలి, వృత్తి కూలీ మరియు పందుల పెంపకం నివాసం గోనెగండ్ల గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

***నిందితుల నుండి స్వాధీన పరచుకున్న డబ్బులు, వస్తువుల వివరములు ..*** 1-బొలెరో వాహనం , 90వేల రూపాయలు , 3 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనంలో ఉన్నాయి.ఈ పత్రిక మీడియా సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ, అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు,ఆత్మకూరు సీఐ, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై,నరేందర్ , అమరచింత ఎస్సై, సురేష్ ,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఎండిన రైతన్నల వరి పంటలను పరిశీలించిన జిల్లా మండల అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** .దేవరకద్ర మండలంలోని డోకుర్ .గోపన్ పల్లి. గ్రామాలలో ఎండిపోయిన రైతన్నల వరి పంటలను జిల్లా మండల అధికారులు మంగళవారం నాడు. పరిశీలించారు.ఎండిపోయిన పంటలను చూసి రైతుల దగ్గర వివరాలు అడిగి తెలుసుకుని. రైతులు ఎవరు కూడా నష్టపోకుండా పై అధికారులకు తెలియజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా అధికారి ఏడి యశ్వంత్ రావు .ఏవో రాజేంద్ర అగర్వాల్ తహసిల్దార్ కృష్ణయ్య .ఆర్ఐ శరత్ .ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయిలో ఏఐ పైలట్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో విద్యా సంచాలకులు ఈవి నర్సింహ రెడ్డి, ఎస్సీ ఈ ఆర్టీ డైరెక్టర్ రమేష్ అధ్వర్యంలో మంగళవారం జరిగిన ఏఐ వర్క్ షాప్ పైలెట్ ప్రాజెక్ట్ అమలు తీరు పై వివరాలను ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అందులో భాగంగా కృష్ణ మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి తేజస్వి ని ఏఐ సాంకేతిక పరిజ్ఞానం పై ఫీడ్ బ్యాక్ ఇవ్వటం పట్ల ఆ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధీ శేఖర్, ఉపాధ్యాయులు రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి నాణ్యతలేని గుడ్లు సరఫరా



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండల పరిధిలో గల వటవర్ల పల్లి గ్రామంలో గల 50 మంది విద్యార్థులు ఉన్న అంగన్వాడీ కేంద్రానికి పవర్ స్టార్ ఆర్ఎం పేరుతో నాణ్యతలేని గుడ్లను పంపిణీ చేస్తున్నారు. గత సంవత్సరం కుళ్ళిన ఇవే గుడ్లను పంపిణీ పట్టించుకోని నిర్వాహకులు పవర్ స్టార్ హారం పేరుతో పంపిణీ చేస్తున్న అంగన్వాడి గుడ్ల నాణ్యత పై ఫోకస్ పెట్టాలని సిడిపివోను కోరుతున్నారు. ఇదే మాదిరిగా నాణ్యతలేని గుడ్లను చిన్నారులకు అందిస్తే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** మహిళా సంక్షేమంకై ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మహిళలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అన్ని రంగాలలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించి అభివృద్ధి చేయుచున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, తహసిల్దార్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న పోతేపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**వెల్దండ మేజర్ న్యూస్.** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 18న మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో షుగర్ పరీక్షలు, కంటి వైద్య పరీక్షలు,హృద్రోగ సంబంధ పరీక్షలు మరియు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయబడుతుందని వారు వివరించారు. ఈ అవకాశాన్ని పోతేపల్లి మరియు గ్రామ పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ పిఆర్ఓ పాషా ఒక ప్రకటనలో తెలిపారు

## ఎల్ఆర్ఎస్ స్కీంపై ప్రజలకు అవగాహన కల్పించాలి : కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎల్ఆర్ఎస్ స్కీం పై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిల్డర్లకు, ఎల్టిపి లకు ఎల్ఆర్ఎస్ స్కీం పై సమావేశం ఏర్పాటు చేశారు, గతంలో మీసేవ ద్వారా ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలని సూచించారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని కమిషనర్ కోరారు, ఈ సమావేశంలో డాక్యుమెంట్ రైటర్లు, బిల్డర్లు, ఎల్టిపీలు, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

### - దివ్యాంగ విద్యార్థుల ప్రగతి విద్య ద్వారానే సాధ్యం- అదనపు కలెక్టర్ పి అమరేందర్

### - దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - డీఈఓ రమేష్ కుమార్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్ర ఆవరణలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలింకో సంస్థ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ దివ్యాంగులకు మంగళవారం ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. జిల్లాలో 0-18 ఏళ్లలోపు వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గత సంవత్సరం ఆగస్టు నెలలో పరీక్షలు నిర్వహించి 102 మంది దివ్యాగులకు 12 లక్షల రూపాయల వ్యయంతో 233 పరికరాలు పంపిణీ చేశారు. వీటిలో 78 వినికిడి పరికరాలు, 22 చక్రాల కుర్చీలు, 36 సీపీ కుర్చీలు, 16 రొలేటర్స్ 20 చంక కుర్చీలు, 5 బ్రెయిలీ కిట్స్, 2 సుకన్య కేన్ కిట్స్, 93 ఎంఎస్ఐ ఈడీ కిట్స్, 9 పుట్ ఆర్థోస్లు పంపిణీ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులు జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే కేవలం విద్య ఒక్కటే మార్గ నిర్దేశకం అవుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. దివ్యాంగులకు మంచి విద్యను అందిస్తే వారి భవిష్యత్ స్వర్ణధామకంగా మారుతుందని, ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. అంధులైన దివ్యాంగులకు ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారిని న్యాయమూర్తులుగా ఎంపిక చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్లు ఆయా ప్రభుత్వాలు కల్పించారన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని దివ్యాంగులైన విద్యార్థులను ఉన్నత స్థాయిలో రాణించేందుకు తల్లిదండ్రులతోపాటు ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపునకు సమగ్ర శిక్ష అభియాన్ అందించిన ఉచిత ఉపకరణాలుఎంతో ఉపయోగపడతాయన్నారు. దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థానంలోకి రావడానికి కేవలం చదువుకుంటే సరైన ఆయుధమని తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. దివ్యాంగుల్లో ఆత్మైస్థైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. వారు అనుకుంటే ఏదైనా సాధిస్తారని చెప్పారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాల పరిధిలో 3180 మంది వివిధరకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగ చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వారందరికీ విద్యతోపాటు అవసరమైన వైద్య సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులతో విద్య అందించడంతోపాటు, ప్రతి శనివారం దివ్యాంగ విద్యార్థుల ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో 12 లక్షల రూపాయల వ్యయంతో 102 మంది దివ్యాంగ చిన్నారులకు 233 వివిధ రకాల ఉపకరణాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్యను డిఈఓ సందర్భంగా అభినందించారు. అంతకుముందు కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను అందించే పరికరాలు, నిర్వహించే సేవలను ఆయన వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ను డిఇఓ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, సఖి కోఆర్డినేటర్ సునీత, ప్రత్యేక అవసరాలు ఉపాధ్యాయులు ప్రకాష్, రాఘవేందర్, శ్యామ్, శ్రీలత, రేనమ్మ, వసంత విజయలక్ష్మి విజయ, జయప్రకాష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి : జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్న్యూస్:** ఇందిరమ్మ ఇళ్లను అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించేందుకు మేస్త్రీలు శిక్షణను సమర్థవంతంగా ఉపయోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. మంగళవారం పాత కలెక్టర్ కార్యాలయం వెనక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ తో కలిసి నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని,మేస్త్రీలకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను అత్యుత్తమ నాణ్యతతో నిర్మించేందుకు, ప్రభుత్వం అందజేసే రూ.5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు మేస్త్రీలకు శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఇల్లు కట్టడంలో మేస్త్రీల ప్రాముఖ్యత చాలా ముఖ్యమని సూచించారు. తక్కువ ఖర్చుతో, ఉత్తమ నాణ్యతతో ఇళ్లు నిర్మించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, ప్రతి మేస్త్రీ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ఈ ఆరు రోజుల శిక్షణలో పాల్గొనే ప్రతి మేస్త్రీకి రోజుకు రూ.300 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.శిక్షణ ద్వారా కొత్త నిర్మాణ పద్ధతులు, మెరుగైన సామగ్రి వినియోగం, భద్రతా ప్రమాణాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. నేర్చుకున్న అంశాలను మీరు మాత్రమే కాకుండా ఇతర మేస్త్రీలకు కూడా తెలియజేయాలనీ అన్నారు. అధిక నాణ్యతతో ఇళ్లను నిర్మించేందుకు సహకరించాలని సూచించారు. అనంతరం మేస్త్రీలకు నిర్మాణానికి అవసరమైన టీ-షర్ట్స్,కిట్లను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని మేస్త్రీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్,డి.ఈ నరేందర్,ఎ.ఈ ప్రకాష్,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అధికారి శివ శంకర్, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - పార్లమెంటు దృష్టికి తీసుకువచ్చిన ఎంపి.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్.న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మంగళవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో పాలమూరు ఎంపి.డికె.అరుణ ప్రస్తావించారు. ఇతర రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఎస్సీలుగా, ఎస్టీలుగా పరిగణించబడుతుంటే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం వారిని వెనుకబడిన తరగ తుల వారిగానే పరిగ ణిస్తున్నారన్నారు. వేట ప్రధాన వృత్తిగా గల బోయ వాల్మీకిలకు ఈ రోజు ఎలాంటి కులవృత్తి లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణలో 5 లక్షలకు పైగా బోయ వాల్మీకు లుంటే.. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోనే అత్య ధిక శాతం బోయ వాల్మీకు లున్నారని గౌరవ స్పీకర్ కు దృష్టికి తీసుకువెళ్లారు. రామాయణం రచించిన టువంటి వాల్మీకి వారసులైన బోయ వాల్మీకిలను నవభా రత నిర్మాణంలో సాధికారత, సమానత్వం సాధించేలా గిరిజన శాఖ మంత్రి వర్యులు చొరవ తీసుకుని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్గల్, ఖిల్లఘణపురం
నాగర్కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757